# కథ

# గాంధీ మళ్ళీ పుడితే...



—వారాల కృష్ణమూర్తి

సృష్టిలో చాల చిత్రాలున్నాయి. భగవంతుడి సృష్టి చిత్రమంటారు పెద్దలు.

పెద్దలు మాటలు అన్నీ కొట్టేయలేం కాని కొన్నింటిని కొట్టేయక తప్పదని పిస్తుంది.

పులులున్నాయి! పులుల్లాంటి మనుషులున్నారు.
గోవులున్నాయి!గోవుల్లాంటి మనుషులున్నారు.
ఇది భగవంతుడి సృష్టి.

గోవుల్ని పులుల్ని ఆడించే మనుషులున్నారు. ఇది భగవంతుడి సృష్టి కాదు. మానవుడి ప్రజ్ఞంటాను.

ఒక రోజు చేసిన పాపం అయిదేళ్ళకు గాని పోదు. అయిదేళ్ళకోసారి మన విధాతల్ని సృష్టిస్తామని తెలుసు.

త్రేతాయుగంలో పధ్నాలుగేళ్ళు
ద్వాపర యుగంలో పన్నెండేళ్ళు.
కలియుగంలో పదేళ్ళు.

మనుషులు వనవాసమో అజ్ఞాతవాసమో చేయాలి. ఇది యుగధర్మం.

మా వూర్లో యుగధర్మం తప్పకుండా ఇంకా వీలయితే త్వరగా వచ్చేది ఎన్నికలు. కలియుగం ఏ పాదంలో వున్నామో తెలీదుగాని కలికాలం కాబట్టి ఏడేళ్ళను కొండకచో అయిదేళ్ళుగా రాజ్యాంగ నేతలు మార్చారేమో తెలీదు.

ఏమిటిదంతా సోది! అనుకుంటే మానేస్తాను. నేరుగా అసలు విషయానికి వద్దాం.

అనుకోకుండా ఎన్నికలొచ్చాయి. అంటే మధ్యంతర ఎన్నికలనుకోండి. ఎన్నికల కోలాహలం నాకు భలేగా నచ్చుతుంది.

రెండు నెలల ముందు నుంచి జనజాగృతి పేరిట సభలు-సమావేశాలు, పోస్టర్లు, కరపత్రాలు, మైకులు చెవులు కొరకడం, మనుషుల్ని నరుక్కోవడం అబ్బో అదో పెద్ద జాతర.

జాతరంటే గుర్తుకొచ్చింది. మా వూర్లో జాతరకు డప్పులు, కొమ్ములు, బూరలు, దున్నపోతులతోను,సారా కుండలతోనూ మోతమోగిపోతుంది.

ఎన్నికలొచ్చినా అంతే!
అందుకే జాతరంటే ఎన్నికలే-
ఎన్నికలంటే జాతరే!

జాతర్లో ఎన్ని(కల) బూతులు పలికితే అంత సంబర పడుతుందట అమ్మోరు. అమ్మోరు సంబరం కోసమే జాతర. లేకుంటే ఆమె బట్టల కోసం

అనుకోకుండా మా వూర్లో జాతర ఈసారి ఏ సంబరం లేకుండా అయిపోయింది. జాతర కోసం ఎదురు చూసిన నాకు నిరుత్సాహం కలిగింది.

కొత్త దాసు... కాలి దాసు... రాందాసు... ఎందరో దాసానుదాసులు అత్తారింటి నుంచి ఎలా వచ్చారో తెలీదు. వచ్చి వూర్లో చేరుకున్నారు జాతరకు. అత్తింటి నుంచి వచ్చిన అల్లుళ్ళు పుట్టింటికొచ్చి జెండాలు పట్టారు.

జాతరలో జెండాలందరూ పట్టొచ్చు. కానీ జెండా పట్టిన వాడి సత్తాను బట్టి జాతరుంటుంది.

రామవాదం జెండా పడితే దద్దోజనం
గురువాదం జెండా పడితే కోడిమాంసం
స్వామివాదం జెండా పడితే సారా ఇంపు

ఇలా వాళ్ళ తత్వాన్ని- ఆర్థిక స్థోమతల్ని బట్టి జాతర జరుగుతుంది.

ఇది వరకు మొదట్లో జనం విరివిగా పాల్గొనేవాళ్ళు జాతర్లో. అదో పెద్ద పండుగ. అప్పుడు అందరిళ్ళల్లోనూ పండగే. తరువాత్తరువాత వీధిలో ఒకరింటి పండగ్గా మారింది. ఆ తరువాత వూరికి పది ఇండ్లకే పండగైంది.

పండక్కు నోచుకోని ఇళ్ళ జనం ఏం పండగలే అని కొందరు తమకున్నంతలో ఓటు కుండలతోనే తృప్తి పడ్డారు. చాలా మంది పండగలు జరుగుతున్న ఇండ్ల అందాల చుట్టూ తిరగ మరిగారు. ఇహ కింద వాళ్ళ సంగతి చెప్పక్కర లేదు. పండగ జరిగే అన్ని ఇళ్ళు వాళ్ళవే- అన్ని ఇండ్లకూ అతిథులే.

అతిథి దేవోభవ!
ఓటు దేవోభవ!!

ఆనాడు అతిథుల్ని ఆదరించడంలో ఆచారాలన్నీ ఈ జాతర్లోనూ పాటించడంలో చెక్కు చెదరని మన సాంప్రదాయం కనిపిస్తుంది.

ఈ జాతర్లో అతిథికి తిండి. మాయచేసి మైమరి పించే నిషా... ఖుషీ... ఏది కావాలన్నా మొహమాట పడొద్దు... అడగండి అందుకోండి. డబ్బంటారా... అదైనా సరే పరవాలేదు.

మైసమ్మ జాతర్లో ఎనుబోతుల బలి
మాయమ్మ జాతర్లో జనబోతుల బలి.

బలి తప్పని జాతర ఏదైనా వుందా?... ఉంటే అది జాతర కాదు.

అంత ఆడంబరంగా అంబరాలు దద్దరిల్లేటట్టు జరిగే జాతర సందడి లేకుండా జరగడం నాకే గాదు. మా వూర్లో చాలా మందికి నచ్చింది కాదు. అను కోకుండా దాసు వూర్లోకి రావడం. అదీ ఎక్కడ నుండి? అత్తారింటి నుంచి. వచ్చినా వూరుకో వచ్చా...! జెండా పుచ్చుకుని జాతర్లో బరిగీసి నిలిచాడు.

దాసు సంగతి మీకు తెలీదు కదూ... చెబుతా... దాసు పేరులోనే గాని ఎవరికీ దాసుడు కాదు. దాసులే అందరూ దాసోహమంటారు. ఆయనే మన్నా మంత్రగాడా- కాదు. మాయలు చేసి మాట్లాడను గొప్పగా చదువుకున్నాడా- లేదు. మరి దీనజన బాంధ వుడా- కాదు.

మరేమిటి?

ఏమిటంటే... చిన్నప్పుడే స్కూల్ ఎగ్గొట్టే వాడు. బలవంతాన పంతులు పట్టుపట్టి చదువువంటికి పట్టేద్దాం అనుకుంటే పంతులు వంటి మీద చింత బరికెతో వాతలు చేసి స్కూలు మానేశాడు.

స్కూల్ మీద తిరుగుబాటు చేసిన- చేస్తున్న వాళ్ళం దర్నీ కూడగట్టుకుని బస్టాండు, రైల్వే స్టేషన్‌లలో సిరవిహారాలు చేసేవాడు. సరదాగా బీడీ, చుట్టా,సిగరెట్ కాల్చాలనిపించినప్పుడు ఏ బంకు మీదో పడి ఇస్తావా... చస్తావా అని గుంపులో సత్యాగ్రహం లాంటిది చేసేవాడు. సత్యాగ్రహం అంటే బ్రిటిష్ వాడికే కాదు భయం మనకూ వుంది.

అది గాంధీగారి భిక్ష.

ఆ భిక్షా పాత్రలోనే స్వాతంత్ర్యం పడింది. కాక పోతే ఆ పాత్ర దాసులాంటి వాళ్ళ చేతుల్లోకి జారిపోయింది.

దాసు సత్యాగ్రహంలోని ఆగ్రహం కనిపెట్టిన వాడై సత్యాన్ని త్యజించి ఆగ్రహాన్నే వంటి నిండా పులుముకున్నాడు. అంటే దాసు మాట కత్తి.

ఆ కత్తికి ఎదురు లేదు. ఎదురు పలికిన వాడి వాక్కులు పెళ్ళే వాడు కాదుకానీ ఆ మూడో రోజో, నాలుగో రోజో వాడి కాలో, చెయ్యో విరిగేది. ఎలా విరిగేది? అదే చిత్రం! దాసు కత్తి కనిపించకుండా ఎదురు తిరిగిన వాళ్ళని శిక్షించేది. దాసు జనగణాన్ని

రక్షించేది.

ఆయుధం గాని, అధికారంగాని ఏదైతేనేం ఒకసారి చేపట్టిన వాడు వదలడు మళ్ళీ ఒకసారి వదిలాడా వాడు పిచ్చి సన్యాసి అని దాను మొదట్లోనే గ్రహించిన మేధావి. 'అధికారానికే ఆయుధం!' అన్న సత్యాన్ని గ్రహించిన వాడై అధికారం కోసం పాకులాడాడు. ఆ పాకులాటలో కుడి ఎడమల భుజాలు గోక్కున్నా మోకాలి చిప్పలు పగిలినా గుండె బలం బండ మనుషుల అండతో అధికారాన్ని లాంగ దీసుకున్నాడు ఒక విధంగా. అంటే రాజీ మార్గంగా.

దాను ఏం చేసినా ఎవరూ అడగరు.

దాను అధికారం కోసం ఎగరకూడదు.

అదీ రాజీ మార్గం

అదే రాచ మార్గమయింది.

ఊర్లో జనం రెచ్చిపోయి నేనంటే నేనని ప్రజాస్వామ్యాన్ని మంకన చేసి జాతర్లో జెండాలు పట్టుకు తిరగడం చూసిన అధికార పక్షం ఈ జనానికి సామదాన బేధాలు కాదు సరాసరి దండమే దండోపాయం అని దానుని అత్తారింటి నుంచి పిలిపించి మరీ జాతర్లో జండా పుచ్చుకో మన్నారు.

దాను జెండా పట్టుకున్నాడు.

దానుకు పోటీగా జెండా పట్టుకు తిరగను ఎవరికీ దమ్ము లేక పోయింది.

"వజ్రాన్ని వజ్రంతోనే కోయాలి."

దండాన్ని దండంతోనే ఎదుర్కోవాలి. అన్న సిద్ధాంతం మీద కొందరు అత్తోరింటి నుంచి వచ్చిన మరో దాసాను దానుణ్ణి నిలబెట్టి జెండా గట్టిగా పట్టించారు.

ఇద్దరూ ఒక గూటి పక్షులే-

ఇద్దరూ అత్తింటి మనుషులే-

కత్తికి కత్తి

కుత్తుకకు కుత్తుక.

భలే రంజుగా వుంటుందనుకున్నారు జనం నాకు మల్లే. తీరా సమయం వచ్చే సరికి దానుధాటికి ఆగలేని దాసానుదానుడు జెండా ఒదిలేసి అస్త్ర సన్యాసం చేశాడు.

ఫలితం జాతర్లో దానొక్కడే మిగిలి పోయాడు. ఒక్కడే అయ్యాక ఆయన చేసిందే పండగ.

దాను ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు.

దాసానుదానుడు దానుకుడి భుజంగా మారి అందర్నీ చకితుల్ని చేశాడు. దాను అత్తోరింటి నుంచి రావడం కాదు కాని జాతర రంజు పోయింది. ఏకపక్షంగా అమ్మోరి జాతర ముగిసింది. మిగతా వూర్లలో జాతర్లలో ఏ జెండా రెపరెప లాడిందీ తేలక ముందే దాను జెండా పాతేసి ఎవరెస్టు ఎక్కినంత ఆనంద పడిపోయాడు.

ఇప్పుడు అత్తోరింటి పక్కాలు దానుకు చెక్క భజనలు చేస్తున్నారు.

గాంధీ గారూ జైలు కెళ్ళారు.

దానుగారూ జైలు కెళ్ళారు.

ఒకరు స్వతంత్రం కోసం నలభై అయిదేళ్ళ కిందట ఎప్పుడో జైలు కెళితే మరొకరు నలభై కూడా నిండని కుర్ర వెధవ (తప్పైతే క్షమించండి) స్వతంత్ర రాజ్యంలో ప్రజాస్వామ్యాన్ని తన కనుసన్నంలో నడపను జైలు నుంచి బైటకొచ్చారు.

ఒకాయన మహాత్ముడు.

మరొకాయన ఏమిటో మీరే చెప్పాలి.

ఇద్దర్నీ కన్నది మా వూరు. మా వూరి పేరు 'పోరు' బందర్.

ఇది మా వూరి సమస్యే అనుకుంటే పొరపాటు. నలభై ఏడులో గాంధీ వాదం ప్రబలినట్టు నేడు దేశమంతా అత్తోరింటి నుంచి వచ్చిన అల్లుళ్ళే జాతర్లలో జండాలు పట్టుకు నిల్చుంటున్నారు. పుట్టింటోళ్ళు దిక్కుమొహం వేసుకుని చూస్తున్నారు.

థగ్గులు పిండారీలు ఎలాంటి వారో చరిత్రలో చదువుకున్నాం. ఈ రోజు జైలునుంచి వీళ్ళు విడుదలై ఎన్నికల్లో నిలబడి ప్రజాస్వామ్యాన్ని ఉద్ధరిస్తుంటే సామాన్యుడు ఏమనగలడు. ఎన్నికల మీద నమ్మకం ఎలా కలుగుతుంది.

ఎన్నికల్నీ జాతర్లనీ థగ్గులూ పిండారీలూ నడుపుతున్న దేశం. ఈ దేశంలోనేనా గాంధీ పుట్టింది?

ఇటీవల ఎన్నికల ముందు వంద మందికి పైగా జైలు నుంచి విడుదలై గుజరాత్‌లో ఎన్నికల్లో నిలబడ్డారని అందులో ఓ పెద్ద మనిషి పోరుబందర్‌లో ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడని తెలిస్తే, మామూలు మనిషే కాదు స్వయానా గాంధీ గారే మళ్ళీ అంటూ పుడితే ఊత కర్ర కాదు తుపాకి పుచ్చుకుంటాడు.

కాదంటారా...?

